www.akshratimes.com

తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

## కుషాయిగూడలో అక్రమ పశువుల రవాణాపై పోలీసుల ఉక్కుపాదం



**కాప్రా,జులై 26 .అక్షర టైమ్స్ :- (ప్రతినిధి గోపగాని పాండు)** కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానికుల నుంచి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కుషాయిగూడ మార్కెట్ సమీపంలో పోలీసులు తనిఖీలు చేపట్టగా, రెండు వాహనాల్లో ఎద్దులు, గేదెలను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు జగదేవ్‌పూర్ పశువుల మార్కెట్ నుంచి జియాగూడకు పశువులను తరలిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. తరలిస్తున్న పశువులలో మొత్తం 27 ఎద్దులు, 8 గేదెలు ఉన్నట్లు గుర్తించారు. పశువుల తరలింపుకు సంబంధించి సరైన అనుమతులు, అవసరమైన పత్రాలు లేకపోవడంతో వాటిని పోలీసులు స్వాధీనం చేసుకుని భద్రత నిమిత్తం గోశాలకు తరలించారు. అలాగే పశువులను రవాణా చేస్తున్న రెండు బొలెరో వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కుషాయిగూడ పోలీసులు వెల్లడించారు. అక్రమంగా పశువుల రవాణా, జంతు సంక్షేమ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు.

## "సర్" ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి.!

**కాంగ్రెస్ శ్రేణులకు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు..**










**ఉప్పల్‌జులై 26 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి హరి మోహన్ రెడ్డి)** సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ కురుమ నగర ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,దుర్గం నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ స్వామి ,సందీప్,పి రామచందర్,గోవిందు ,టి మల్లేష్,మధు , అక్కు రవి , టి శ్రీనివాస్ రెడ్డి ,టి విజయ సింగ్ , సత్యనారాయణ చారి ,రాజ్ కుమార్ , రాజయ్య గౌడ్ , గోవింద్ కొమరయ్య మంగ శీను , పి మహేందర్ , కుమార్ ,పూల చందు , విమల్ బాలు యాదవ్ ,రమేష్ యాదవ్ ,కే బీరయ్య ,సతీష్ కుమార్, బిఎల్ఓ 337 ,338,దుర్గం రేణుక . ఎల్ అరుణ మరియు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సు





**పటాన్చెరు,జులై 26 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.వీరేష్)** పటాన్చెరులోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సరిచూసుకొని నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని, దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు నివసించే పటాన్చెరు పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి ప్రతి ఓటు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై పటాన్చెరును ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. పటాన్చెరులో నివసిస్తున్న వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ ప్రాంతీయ భాషలలో ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నాయికోటి రాజును ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో మల్లేష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, కె. రామచంద్రారెడ్డి, నాయికోటి రాజ్, యాదగిరి యాదవ్, నర్రా బిక్షపతి, దశరథ్ రెడ్డి, వెంకటరెడ్డి, పరంధామ్ రాజ్, సంజయ్ సింగ్, ప్రకాష్, అజయ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రజలు మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యాపారవేత్త సంద్ర ప్రవీణ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు





**శేర్లింగంపల్లి,జులై 26 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి ఎం.ఈరన్న)** ప్రముఖ వ్యాపారవేత్త సంద్ర ప్రవీణ్ రావు జన్మదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్. ఈ సందర్భంగా సంద్ర ప్రవీణ్ రావు ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో, వ్యాపార రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, సమాజ సేవలోనూ విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు! జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, విజయాలతో వెలుగొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

## అర్హులంతా ఓటరుగా నమోదు కావాలి మందుముల పరమేశ్వర్ రెడ్డి





**కాప్రా,జులై 26 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి గోపగాని పాండు)** కుషాయిగూడ డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాయి నగర్ కాలనీలోని సాయిబాబా దేవాలయం సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఓటరు నమోదు, సవరణలు, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను సంబంధిత బూత్ స్థాయి అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో చర్చించి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడంతో పాటు, వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌకుట్ల ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్నారు. ప్రతి అర్హ పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, చిరునామా మార్పులు, పేరు సవరణలు లేదా ఇతర వివరాల సరిదిద్దడానికి అవసరమైన దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటర్లకు అవసరమైన దరఖాస్తు పత్రాలను పంపిణీ చేసి వాటిని ఎలా పూరించాలనే విషయంపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటు అమూల్యమైనదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేరు ఉండటం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక బాధ్యత కూడా అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌకుట్ల ప్రకాశ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, సమన్వయకర్త సీతారాం రెడ్డి, కాసుల పోచయ్య గౌడ్, చర్లపల్లి డివిజన్ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట రెడ్డి, కాసుల సతీష్ గౌడ్, సుజిత్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, హీరాలాల్ నాయక్, క్రాంతి కుమార్, అనిల్ యాదవ్, వినోద్, శ్యామ్, రాకేష్, మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు నీరజ రెడ్డి, రమా రెడ్డి, అరుణ నాయక్, వరలక్ష్మి, గిరిజ, యువ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ చారి, ప్రధాన కార్యదర్శి సాకేత్ గౌడ్, ఈశ్వర్, రాకేష్, గని, గద్దల వంశీతో పాటు సాయి నగర్ కాలనీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెండి ఆభరణాల ప్రపంచానికి కొత్త ఆకర్షణ... "వాక్య సిల్వర్" ప్రారంభం

**ఎమ్మెల్యే ఎన్. గణేష్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**







**కాప్రా,జులై 26 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి గోపగాని పాండు):** నాణ్యత, నమ్మకం, ఆధునికతకు ప్రతీకగా నిలిచే స్వచ్ఛమైన 92.5 వెండి ఆభరణాలు, అత్యుత్తమ వెండి వస్తువులను వినియోగదారులకు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన "వాక్య సిల్వర్" నూతన ప్రదర్శన కేంద్రం ఆదివారం ఏఎస్‌రావు నగర్ ప్రధాన రహదారిలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రదర్శన కేంద్రాన్ని నిజామాబాద్ ఎమ్మెల్యే ఎన్. గణేష్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంప్రదాయ కళా నైపుణ్యాన్ని ఆధునిక అభిరుచులతో మేళవించి రూపొందించిన వెండి ఆభరణాలు ప్రతి వర్గం వినియోగదారులను ఆకట్టుకునేలా ఉన్నాయని అన్నారు. నిత్య వినియోగం నుంచి వివాహాలు, శుభకార్యాలు, పండుగలు, ప్రత్యేక సందర్భాలకు అనువైన వెండి ఆభరణాలు, బహుమతుల కోసం ఎంపిక చేసుకునే వెండి వస్తువులు ఒకేచోట అందుబాటులో ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. వాక్య సిల్వర్‌లో స్వచ్ఛమైన 92.5 ప్రమాణాల వెండి ఆభరణాలతో పాటు ఇంటి అలంకరణకు, పూజా కార్యక్రమాలకు, బహుమతులుగా అందించేందుకు అనువైన నాణ్యమైన వెండి వస్తువులను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచినట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది. ప్రతి ఉత్పత్తిని నైపుణ్యం కలిగిన కళాకారుల చేత అత్యంత శ్రద్ధతో తయారు చేయించినట్లు వెల్లడించింది. హైదరాబాద్‌లో తొలి శాఖ ప్రారంభాన్ని పురస్కరించుకొని వినియోగదారుల కోసం ప్రత్యేక ప్రారంభోత్సవ రాయితీలను ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. తొలి 50 మంది వినియోగదారులకు వెండి ఆభరణాలపై 50 శాతం తగ్గింపు, అలాగే తొలి 50 మంది వినియోగదారులకు వెండి వస్తువుల తయారీ చార్జీలపై 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఆఫర్లు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టే నాణ్యత, ఆకర్షణీయమైన నమూనాలు, సరసమైన ధరలు, మెరుగైన సేవలతో హైదరాబాద్‌లో వెండి ఆభరణాలు, వెండి వస్తువుల విక్రయంలో విశ్వసనీయ కేంద్రంగా నిలవడమే తమ లక్ష్యమని వాక్య సిల్వర్ యాజమాన్యం స్పష్టం చేసింది. దీంతో ఏఎస్‌రావు నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వెండి ఆభరణాలు, వెండి వస్తువులు అందుబాటులోకి వచ్చినట్లు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో 18 ఏళ్ల యువకుడు అదృశ్యం

**"ఇంటికి వెళ్తున్నా" అన్న చివరి ఫోన్..**

**ఆ తర్వాత యువకుడు మాయం.!**



**కాప్రా,జులై 26 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి గోపగాని పాండు)** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు అదృశ్యమైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. పుట్టినరోజు సందర్భంగా అన్న వద్దకు వచ్చిన యువకుడు, ఇంటికి వెళ్తున్నానని ఫోన్‌లో చెప్పిన కొద్దిసేపటికే కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు గ్రామానికి చెందిన జనిగల సాయికిరణ్ (24) ఉపాధి నిమిత్తం ఆరు నెలల క్రితం కాప్రా పరిధిలోని చక్రిపురంలో శ్రీరామ్ బేకరీ సమీపంలోని సాయి నిలయం భవనంలో స్నేహితులతో కలిసి నివాసం ఉంటున్నాడు. సాయికిరణ్‌కు ఇద్దరు సోదరులు కాగా, తమ్ముడు జనిగల శివ (18) ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేశాడు. అన్న పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21న మోత్కూరు నుంచి చక్రిపురానికి వచ్చి కొద్ది రోజులుగా అన్న వద్దే ఉన్నాడు. ఈ నెల 24వ తేదీ ఉదయం సాయికిరణ్ విధులకు వెళ్లిన అనంతరం ఉదయం సుమారు 9 గంటల 18 నిమిషాలకు శివ తన అన్నకు ఫోన్ చేసి "ఇంటికి బయలుదేరుతున్నాను" అని తెలిపాడు. అనంతరం తండ్రికి కూడా ఇంటికి వస్తున్నానని సమాచారం ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఎంతసేపటికీ ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. శివ మొబైల్‌కు పలుమార్లు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్‌గా రావడంతో బంధువులు, స్నేహితులు, తెలిసిన ప్రాంతాల్లో గాలించినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. గతంలో కూడా ఒకసారి ఇంటి నుంచి వెళ్లిపోయి మరుసటి రోజు తిరిగి వచ్చిన నేపథ్యంలో ఈసారి కూడా వస్తాడని కుటుంబ సభ్యులు వేచి చూశారు. అయితే రోజులు గడిచినా తిరిగి రాకపోవడంతో కుషాయిగూడ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన జనిగల శివ ఎత్తు సుమారు ఐదున్నర అడుగులు. తెలుగు, ఆంగ్ల భాషలు మాట్లాడగలడు. తెలుపు వర్ణంతో ఉంటాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కుషాయిగూడ పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి, యువకుడి ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులు యువకుడి వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కుషాయిగూడ పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఓటు హక్కు పరిరక్షణపై వి. జగదీశ్వర్ గౌడ్ పిలుపు





**శేరిలింగంపల్లిజులై 26 .అక్షర టైమ్స్ :ప్రతినిధి ఎం.ఈరన్న)** "ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ ఓటును సురక్షితంగా కాపాడుకోవాలి" అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఏ నగర్, స్టాలిన్ నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలలో బీఎల్ఓలు బీఎల్ఏలు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ఆయన సమీక్ష నిర్వహించారు.

**సమీక్షా సమావేశ ముఖ్యాంశాలు:**

ఓటు ధృవీకరణ: ప్రతి నాయకుడు, కార్యకర్త, మరియు సాధారణ ఓటరు ఓటరు జాబితాలో తమ పేరు సరిగ్గా ఉందో లేదో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి.

**కొత్త ఓటర్ల నమోదు:**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ (18 ఏళ్లు నిండిన వారు) ఓటరుగా నమోదయ్యేలా బాధ్యతగా సహకరించాలి. ప్రజాస్వామ్య బలోపేతం: ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటు చాలా కీలకమైనదని, ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు జీహెచ్ఎంసీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు: కాంగ్రెస్ నాయకులు: దొర్నాల రవికుమార్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, నడిమింటి కృష్ణ, రాచమల్ల భాస్కర్ గౌడ్, రవీందర్ రెడ్డి, కె. రాంబాబు, సి. సురేష్, నవీన్ నేత, శ్రీకాంత్ రాయికోటి, రాజారెడ్డి, బి. శ్రీకాంత్, సత్యరాజ్, రాఘవేంద్ర, నరసింహ, మల్లేష్, పాండు, ప్రశాంత్, భరత్, వాసు, హీరా వర్ధన్, ఓంకార్ తదితరులు. జీహెచ్ఎంసీ సిబ్బంది: సూపర్వైజర్ రమేష్ కుమార్, పుష్ప, కావేరి, సుజాత, పావని, అనిత తదితరులు.

## ఎల్ఐజీ కాలనీ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి






**పటాన్చెరు/భారతి నగర్,జులై 26 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.వీరేష్)** పటాన్‌చెరునియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ కాలనీ సొసైటీ డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఎల్ఐజీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శుభసందర్భంగా ఆదర్శ్ రెడ్డి ప్రసంగిస్తూ, ఎల్ఐజీ కాలనీ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఎప్పుడూ వెన్నంటి నిలిచారని, అలాంటి ఆప్యాయమైన కుటుంబ సభ్యుల మధ్యకు రావడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనా కాలంలో భారతీనగర్ కార్పొరేటర్‌గా సింధు ఆదర్శ్ రెడ్డి సుమారు పన్నెండు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులను పూర్తి చేశారని గుర్తుచేశారు. ఆ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రధానంగా సెంట్రల్ లైటింగ్‌తో కూడిన బీటీ రోడ్లు, ఎల్ఐజీ కాలనీ బస్ స్టాప్ నుండి మ్యాక్ సొసైటీ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, బస్తీ దవాఖానా ఏర్పాటు, వార్డు కార్యాలయ నిర్మాణం, వయోవృద్ధుల కేంద్రం, పార్కుల ఆధునీకరణతో పాటు బహిరంగ వ్యాయామశాలలు, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌కు చెందిన ఆర్థికంగా వెనుకబడిన సుమారు 70 మంది విశ్రాంత ఉద్యోగులకు పింఛన్ల మంజూరు, మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అంతకుముందు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఈ వేడుకలకు విచ్చేసి, ఎల్ఐజీ కాలనీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ఎల్ఐజీ కాలనీ సొసైటీకి విశేష సేవలందించిన మాజీ డైరెక్టర్లను, ఉద్యోగులను ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, ఎల్ఐజీ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్, రాజలింగం, సామ్యూల్ జాన్, రాంబాబు, మాజీ అధ్యక్షులు నారాయణ రెడ్డి, మాజీ డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, సిలార్ సాబ్, కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా ఓటరు అవగాహన కార్యక్రమం

**పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**






**శేరిలింగంపల్లి,జులై 26 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.ఈరన్న)** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) - ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆదివారం స్థానిక చర్చిలను సందర్శించి ప్రజల్లో ఓటరు అవగాహన కల్పించారు. శాసనసభ్యులు (ఎమ్మెల్యే) అరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీల్లో ఉన్న చర్చిలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్లు కార్పొరేటర్ నాగేందర్ యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం కార్పొరేటర్, ఆయన కుటుంబ సభ్యుల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకుని, వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని వివరించారు. ఒక్క ఓటు కూడా వృథా కాకుండా బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ) ఇంటింటికి తిరిగి సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇదే సమయంలో స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా... వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా పాస్టర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు సభ్యులు శ్రీకళ, కనకలక్ష్మి, శ్రీకాంత్ దేవులపల్లి, పాస్టర్లు డానియల్, జ్యోతి ప్రకాష్, సుందర్ రావు, దేవానంద్, ప్రభుదాస్, నిర్మల్ కుమార్, జయరాజ్, ప్రేమ్ కుమార్, అమోస్, టోనీలతో పాటు కుటుంబరావు, నరసింహ రావు, మహిళలు భాగ్యలక్ష్మి, సౌజన్య, కళ్యాణి, సుధారాణి, చర్చి సంఘాల సభ్యులు పాల్గొన్నారు. (గమనిక: ఒకవేళ మీకు వేరే రకమైన హెడ్‌లైన్ కావాలంటే క్రింది వాటిలో ఒకటి ఎంచుకోవచ్చు:) ఆప్షన్ 1: ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత: శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆప్షన్ 2: చర్చిలలో ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు నమోదు అవగాహన సదస్సు

# కొండేపి డ్రైన్ ఆక్రమించి రొయ్యల కుంటలకు శ్రీకారం చుడుతున్న అధికారపార్టీ నేతలు

**అడ్డుకున్న స్థానిక రైతులు రైతులపై ఆక్రమణ దారులు పోలీస్ లకు పిర్యాదు**

**విచారిస్తున్న కావలి రూరల్ పోలీస్ లు పనులు ఆపిన ఫారెస్ట్ అధికారులు**







**కావలి,జులై 26 .అక్షర టైమ్స్ :** కావలి రూరల్ మండలంలో పోతున్న కొండేపి డ్రైన్ కాలువను కొందరు ఆక్రమించి రొయ్యల కుంటలు వేస్తున్నారని స్థానిక రైతులు ఆందోళనచెంది పనులను ఆదివారం సాయంత్రం అడ్డుకున్నారు. కొండేపి డ్రైన్ పూడ్చి వేస్తుండగా రైతులు అడ్డుకుని జేసీబీ తాలాలు తీసుకోవడంతో రైతులు, ఆక్రమణ దారుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ సమాచారం పోలీస్, ఫారెస్ట్ అధికారుల దృష్టికి వెళ్ళింది. కావలి ఫారెస్ట్ అధికారులు కూడా సంఘటన స్థలానికి చేరుకొని పనులను నిలిపివేయాలని ఆదేశించారు. అయితే జెసిబి తో పనులు చేస్తూ కొండేపి డ్రైన్ కాలువను పూడ్చుటకు పూనుకున్న అధికార పార్టీ నాయకుడు ఉప్పల సీనయ్య రైతులపై పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. దద్దాల సురేష్, తాత వెంకట శేషయ్య, మార్ల సుబ్రమణ్యం అనే వారిపై కావలి రూరల్ పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీస్ లు విచారణ చేస్తున్నారు. రైతులు తెలిపారు. కావలి రూరల్ మండలం లోని చెన్నై పాలెం నుండి కొనదిన్నె మీదుగా చెప్పలేరు పోయే కాలువ ను అన్నగారి పాలెం ప్రాంతంలో చల్లంగుంట అనే చోట కొండేపి డ్రైన్ పోరంబోకు పొలం ఆక్రమణదారుల చేతుల్లో చిక్కిందని విమర్శలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో కే టి హెచ్ ఛానల్ కాలువ పనులు చేస్తూ ఉన్నారు, అదే క్రమంలో కొండేపి డ్రైన్ కు కలుపుతూ కాలువ తీసి ఆ పనులు కూడా మంజూరు అయినట్లు తెలిసినప్పటికీ, కాలువ పూడ్చుట వలన రైతులకు తీరని నష్టం వాటిల్లుతుందని వాపోయారు. అధికారులు చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. దాదాపు 250 ఎకరముల పొలము ఈ కాలువ కింద పారుదల ఉందని రైతులు పేర్కొంటున్నారు ఈ కొండేపి డ్రైన్ కాలువ పూడ్చివేసి పడమర వైపు ఉన్న పొలాలను ఆక్రమిస్తున్నారని ఆందోళన చెందారు తూర్పు వైపున ఫారెస్ట్ స్థలాన్ని కూడా కలిపి ఆక్రమిస్తున్నట్లు విమర్శలు చేశారు. ఈ విషయం సాధారణమైనదే అని సిఐ రాజేశ్వర రావు పేర్కొన్నారు. రైతులు మాత్రం జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించుకుంటామని తెలిపారు.

## అశువులు బాసిన విద్యార్థుల
# ఆత్మ శాంతించాలి అనిల్ కుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి,జులై 26 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి ఎం.ఈరన్న)** ఢిల్లీ వీధుల్లో భారత దేశ యువత, విద్యార్థులు అకుంటిత శక్తితో ఉద్యమించిన తీరు దేశానికి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ప్రశ్నాపత్రం లీక్ కావడంతో ఒక్కసారిగా విద్యార్థి లోకం కదం తొక్కింది. నష్టపోయిన పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడగా, అందుకు నిరసనగా తోటి విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేలా ప్రాణాలకు తెగించి నిరసన పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ నేపథ్యంలో బాధితులకు అండగా ఉంటూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా దోషులను కాపాడుతోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు ప్రవర్తించిన తీరు తీవ్ర విస్మయానికి గురిచేసింది. అందుకు నిరసనగా భారత దేశ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏకంగా ప్రధాన మంత్రి నివాస ముట్టడికి వెళ్లడంతో పేపర్ లీక్ అంశం అంతర్జాతీయంగా సంచలనమైంది. ఉద్యమ ఫలితంగానే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అశువులు బాసిన విద్యార్థుల ఆత్మశాంతి కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని స్థానిక కాంగ్రెస్ నాయకులు పీజేఆర్ స్టేడియం గాంధీ విగ్రహం నుంచి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ కొవ్వొత్తుల పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ చైర్మన్ జైపాల్, సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్, కట్ల శేఖర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ యువజన, విద్యార్థి, మహిళా విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## డియస్సిలో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ
# విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి..

**వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కండెల్ల పెద్దిరాజు డిమాండ్**



**గోకవరం,జులై 26 .అక్షర టైమ్స్ :** పత్రికా సమావేశంలో వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పెన్షనర్స్ రిటైర్డ్ ఉద్యోగుల కార్యాదర్శి, మరియు మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కండెల్ల పెద్దిరాజు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు ఐక్యతగా పోరాడి నీట్ పరీక్ష పత్రం లీకేజి విషయంలో "కాక్రోచ్ జనతా పార్టీ " చీఫ్ అభిజిత్ దీపక్ ఆధ్వర్యంలో భారీ గా విద్యార్థులు మోహరించడం, కేంద్ర ప్రభుత్వాన్ని స్తంభింపచేసి బాధ్యుడైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తొలగించిన సంగతి తెలిసిందే. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల భర్తీ చేసిన డియస్సి ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలలో అనేక అవకతవకలు జరిగాయని నిరుద్యోగులు అసహనానికి గురికావడం జరిగిందని, అలాగే వారి వాదనను బట్టి అనేక అపోహలు ఉన్నాయని వాటన్నిటిని ప్రజలకు, నిరుద్యోగులకు నివృతి చేసి తెలియచెప్పాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేసారు , ఏ విధమైన పారదర్శక విధానాలు లేకుండా నియామకాల్లో డొల్ల తనం కనబడుతుందని ఆయన ఎద్దేవా చేశారు, నిరుద్యోగులకు ఆశలు చూపి మొండి చెయ్యి చూపారని ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలలో ఏక పక్ష ధోరణిలో జరిగాయని, కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసి ఆయన పారాధర్శకతను నిరూపించుకోవాలని వై యస్సార్ సి పి రాష్ట్ర నాయకుడు కండెల్ల పెద్దిరాజు డిమాండ్ చేసారు.

# పాత్రికేయుడు తోకల శ్రీనివాస్ కు పితృయోగం


**పలువురు పాత్రికేయులు నివాళి**




**జలదంకి,జులై 26 .అక్షర టైమ్స్ :** మీడియా రంగంలో పాత్రికేయులు తోకల శ్రీనివాస్ కు పితృయోగం చెందారు. శ్రీనివాస్ తండ్రి తోకల రమణయ్య అనారోగ్య కారణంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వాగ్రామం చినక్రాక కు వెళ్ళి నివాళు లర్పించారు. ఆదివారం తోకల రమణయ్య పార్థవదేహానికి పలువురు జర్నలిస్ట్ లు, నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ చైర్మన్ తిరువీధి ప్రసాద్, చిలకపాటి మధు, ఏటూరి శివకుమార్, పిన్ని బోయిన చరిత్ర కుమార్, మర్రిబోయిన మధు కిషోర్, భీమవరపు బాలాజీ, సీఎం డి న్యూస్ రిపోర్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు

## పాదలకూరులో వైభవంగా
# వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం..

**పల్లకి సేవలో భక్తుల ఆధ్యాత్మిక పరవశం..**





**పొదలకూరు,జులై 26 .అక్షర టైమ్స్ : (రిపోర్టర్ ఆనంద్)** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పొదలకూరు పట్టణంలోని అయ్యప్ప నగర్‌లో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాలంకరణలతో శోభాయమానంగా మారగా, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కల్యాణోత్సవం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది.ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా వేద మంత్రాల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పల్లకి సేవ కనులపండువగా సాగింది.పుష్పాలతో అందంగా అలంకరించిన పల్లకిలో స్వామివారిని ఊరేగించగా, భక్తులు గోవింద నామస్మరణతో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఈ కల్యాణ మహోత్సవానికి పొదలకూరు పట్టణానికి చెందిన తన్నీరు వెంకట రమణయ్య,భారతి దంపతులు.. చక్రధర్,దివ్యశ్రీ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా పొదలకూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలను స్వీకరించి తమ మొక్కులు తీర్చుకున్నారు.కార్యక్రమం అనంతరం ఆలయ నిర్వాహకులు, ఉభయకర్తలు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# మంత్రి నారాయణతో బై దేశీ ప్రతినిధుల భేటీ





**నెల్లూరు,జులై 26 .అక్షర టైమ్స్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్య సాధనలో భాగంగా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి లు) మహిళలను సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదించిన ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ సెంటర్ల ఏర్పాటుపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో బై దేశీ ప్రతినిధులు, మెప్మా అధికారులు ఆదివారం సమావేశమయ్యారు. చింతారెడ్డి పాలెం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కమీషనర్ నందన్ ,మెప్మా నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. కిరణ్ కుమార్, మెప్మా అధికారులు ఎల్‌హెచ్ బి. సుధాకర్, ఐబీ అంకయ్య, ఏఓ సుధాకర్, టీఈ (మార్కెటింగ్) కాంతయ్యతో పాటు బై దేశీ ప్రతినిధులు హర్ష రెడ్డి, కార్తీక్ పత్తిపాటి, షణ్మిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా బై దేశీ ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్ హెచ్ జి మహిళలు కేవలం ఉత్పత్తులు తయారు చేయడానికే పరిమితం కాకుండా ప్రాసెసింగ్, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్, మార్కెట్ లింకేజీల ద్వారా స్వయం ఉపాధి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ఈ నమూనాను రూపొందించినట్లు మంత్రికి వివరించారు. 'స్వయం' బ్రాండ్ కింద నాణ్యమైన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా మార్కెట్ చేయడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం, రైతులకు మెరుగైన ధరలు, స్థానిక ఉత్పత్తులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించవచ్చని తెలిపారు.పైలట్ ప్రాజెక్టుగా నెల్లూరు, గుంటూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించే కార్యాచరణను కూడా మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు మహిళా సాధికారత, స్థానిక ఉపాధి కల్పన, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తుల ప్రోత్సాహం, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడటంతో పాటు "ఆత్మనిర్భర్ ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనకు బలమైన మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతిపాదనలోని అంశాలను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆసక్తిగా పరిశీలించి, ఎస్ హెచ్ జి మహిళల ఆదాయాన్ని పెంచే విధంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్న ఈ నమూనాపై అధికారులతో సానుకూలంగా చర్చించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే ఇటువంటి వినూత్న కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం రాష్ట్రంలో మహిళల ఆర్థిక సాధికారత, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి, అలాగే "ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త" లక్ష్య సాధన దిశగా కీలక ముందడుగుగా నిలిచిందని అధికారులు తెలిపారు.

## శ్రీనివాస్ కాలనీలో పాదయాత్ర..
# డ్రైనేజీ సమస్య పరిష్కారానికి హమీద్ పటేల్ హామీ



**కొండాపూర్,జులై 26 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.ఈరన్న)** కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ కాలనీలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానికులతో కలిసి పాదయాత్ర నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్య: కాలనీవాసులు తీవ్రంగా వేధిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తక్షణ స్పందన: సమస్య తీవ్రతను గుర్తించిన హమీద్ పటేల్, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి డ్రైనేజీ అవుట్‌లెట్‌ను అత్యవసరంగా పునరుద్ధరించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. హామీ: ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో డివిజన్‌లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, శ్రీనివాస్ కాలనీ డ్రైనేజీ సమస్యను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొక్క వీరబ్రహ్మం, కొప్పు కృష్ణయ్య, అందేపల్లి నాగమణి, నర్సింగరావు, జయరాములు, అక్బర్, సత్తిరెడ్డి మరియు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.

## బండ్లగూడ కాలనీలో బొడ్డురాయి నిర్మాణానికి రూ. 2,51,000
# విరాళం అందజేసిన మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్





**పటాన్‌చెరువు,జులై 26 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.వీరేష్)** జెపి కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న బొడ్డురాయి నిర్మాణ పనులకు పటాన్‌చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన వంతు ఆర్థిక సహాయంగా రూ. 2,51,000 (రెండు లక్షల యాభై ఒక్క వేల రూపాయల) నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంలో, పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు బాగా కురవాలని, గ్రామాన్ని అంటువ్యాధులు మరియు చెడు శక్తుల నుంచి కాపాడాలని గ్రామదేవతను ప్రార్థించే బొడ్రాయి ప్రతిష్టాపన తెలంగాణ సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు. ఇలాంటి దైవ కార్యంలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజల క్షేమాభివృద్ధి కొరకు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో కే. నరసింహ చారి పంతులు, మాజీ సర్పంచ్ జయమ్మ, జెపి కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ భరత్, గొల్ల కృష్ణ యాదవ్, డప్పు మల్లేష్, ఆల్విన్ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, రవీంద్రాచారి, కార్ రాజు, సన్నీ యాదవ్, మెట్టు కళ్యాణ్ యాదవ్, సాయి చరణ్ యాదవ్, వడ్డే సురేందర్, జి. మల్లేష్, గోపాల్, లక్ష్మణ్ యాదవ్, దశరథ్, శ్రీశైలం ముదిరాజ్, ప్రభు సింగ్, కుర్ర శ్రీను, కుర్ర ప్రభాకర్, డప్పు రాజు, అర్జునయ్య, విగ్నేష్, మహమ్మద్ అబ్బాస్ మియా, చాకలి చంద్రయ్య, శ్రీరామ్ సింగ్, కుమారి నర్సింలు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కుల పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం

**శేరిలింగంపల్లిలో భారీ దివిటీల ఊరేగింపు, సత్యాగ్రహం**






**శేర్లింగంపల్లి,జులై 26 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.ఈరన్న)** విద్యార్థుల హక్కుల పరిరక్షణ, వారి ప్రకాశ్వంతమైన భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు విద్యార్థుల సమస్యలపై సంఘీభావం ప్రకటిస్తూ, విద్యార్థులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కట్ల శేఖర్ రెడ్డి నేతృత్వంలో భారీ దివిటీల ఊరేగింపు, సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంబీసీ సంస్థ అధ్యక్షులు జెరిపాటి జైపాల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ విభాగ యువ నాయకులు, యలమంచి ఉదయ్ కిరణ్ దాతృత్వ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యలమంచి ఉదయ్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ పురపాలక మండలి సభ్యులు, విభాగ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల నాయకులు, విద్యార్థులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల హక్కులు, న్యాయం, భవిష్యత్తు కోసం అందరూ ఐక్యంగా గళమెత్తారు. మహాత్మా గాంధీ విగ్రహం, పిజెఆర్ క్రీడా ప్రాంగణంనుండి చందానగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ భారీ ఊరేగింపు, విద్యార్థుల హక్కుల రక్షణకు, ఉజ్వల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని, వారి కలలు సాకారం కావాలని, సురక్షితమైన భవిష్యత్తు లభించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

## సైబరాబాద్‌లో వారాంతపు మద్యం
# మత్తు వాహన తనిఖీలు 327 మందిపై కేసులు






**సైబరాబాద్,జులై 26 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి ఎం.ఈరన్న)** సైబరాబాద్ రవాణా పోలీసు కమిషనరేట్ పరిధిలో చేపట్టిన వారాంతపు ప్రత్యేక తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై రవాణా పోలీసులు విస్తృతంగా చర్యలు తీసుకున్నారని సైబరాబాద్ రవాణా శాఖ అదనపు కమిషనర్ (పరిపాలన) జి. నరేందర్ తెలిపారు. ఈ తనిఖీల్లో మొత్తం 327 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. వీటిలో: ద్విచక్ర వాహనదారులు: 255 మూడు చక్రాల వాహనదారులు (ఆటోలు): 13 నాలుగు చక్రాల వాహనదారులు (కార్లు): 55 భారీ వాహనదారులు: 04 రక్తంలో మద్యం పరిమాణం ఆధారంగా నమోదైన కేసులు: 36 నుండి 200 మిల్లీగ్రాములు: 270 మంది 201 నుండి 300 మిల్లీగ్రాములు: 35 మంది 301 నుండి 550 మిల్లీగ్రాములు: 22 మంది మద్యం సేవించి పట్టుబడిన వారందరినీ చట్టప్రకారం న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు జారీ చేసిన హెచ్చరిక: మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే, భారతీయ న్యాయ సంహిత -- 2023 లోని గైర్రస్తు హత్య నేరం (సెక్షన్ 105) కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ నేరానికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు అపరాధ రుసుము (జరిమానా) విధించే అవకాశం ఉందన్నారు. గడచిన వారంలో న్యాయస్థాన తీర్పులు (20.07.2026 -- 25.07.2026): గత వారంలో రవాణా న్యాయస్థానాలు మొత్తం 182 కేసులను పరిష్కరించాయి: జరిమానా మరియు జైలు శిక్ష: 04 మందికి జరిమానా మరియు సామాజిక సేవ: 02 మందికి కేవలం జరిమానా: 176 మందికి -- జి. నరేందర్ అదనపు రవాణా పోలీసు కమిషనర్ (పరిపాలన), సైబరాబాద్.

